ఆదివాసీల అభివృద్ధికి పెద్దపీట

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్, ఆగస్టు 9: ఆదివాసీల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీటను వేస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గిరిజన బాలుర వసతి గృహం ఆవరణలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్ని మాట్లాడారు. ఆదివాసీల జీవన విధానం ప్రత్యేకమైనదని,ఆదివాసీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తున్నదన్నారు. ఈ సందర్భంగా చెంచు సంఘం నాయకులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యుడు బాలాజీసింగ్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామేశ్వరిదేవి, ఏటీడీవో వెంకటయ్య, తహసీల్దార్ ముంతాజ్, సీఐ శివప్రసాద్, టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు వేణుగోపాల్, శంకర్, శేఖర్‌గౌడ్, నాయకులు చందోజీ, బీచ్యానాయక్, యాదగిరిరెడ్డి, జహంగీర్‌అలీ, శ్రీనివాస్, అశోక్, గోపి, హెచ్‌డబ్ల్యూవోలు రాములు, బాలరాజు, గోపాల్, రామచంద్రయ్య, మురళీ, నరేందర్ పాల్గొన్నారు.

ఆమనగలు : ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని చెంచు సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై మండల కేంద్రంలోని ఎంపీడీవో ప్రాంగణంలో కొమురంభీం విగ్రహానికి రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యుడు ఠాగూర్ బాలాజీసింగ్, ఆదివాసులతో కలిసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ మాజీ కో-ఆర్డినేటర్ జంగయ్య, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, ఆదివాసీ సంఘం రాష్ట్ర నాయకుడు రాములు, మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కేశవులు, స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కాసోజురాము, ప్రధాన కార్యదర్శి రవికిరణ్ పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

చేవెళ్ల రూరల్, ఆగస్టు 9 : సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శంకర్‌పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మీప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా 15వ వార్డులో, కొండకల్ గ్రామంలో సీజనల్ వ్యాధులు, దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బ్యానర్ ప్రదర్శించి అవగాహన కల్పించారు. నీరు నిచిన ప్రదేశాల్లో సిబ్బందితో బ్లీచింగ్ పౌడర్ చల్లించి శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. ప్రజలు వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్ రాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎల్లయ్య, మేనేజర్ అంజన్ కుమార్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్, శానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

చేవెళ్లటౌన్ : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని చేవెళ్ల ప్రత్యేక అధికారి కృష్ణయ్య అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తగా పంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని వివిధ కాలనీలో పిచికారీ చేయించారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి కృష్ణయ్య, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, చేవెళ్ల ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్లు వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సమత, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు హరికృష్ణ, శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు సుశాంత్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

కొత్తూరు మున్సిపాలిటీలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య

కొత్తూరు, ఆగస్టు 9 : కొత్తూరును ఆకుపచ్చగా మార్చడానికి కలిసికట్టుగా కృషి చేయాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో శుక్రవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్ పర్సన్‌తో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ఆకుపచ్చ కొత్తూరుగా మార్చాలని అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీని స్వచ్ఛతలో ఆదర్శంగా మార్చేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ డోలి రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సుదర్శన్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు మహేశ్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, నరసింహ, నరసింహగౌడ్, చంద్రపాల్ రెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

గ్రామాల్లో పచ్చదనం పెంపొందించాలి

కడ్తాల్ : మండలంలోని గ్రామాలు, తండాలను స్వచ్ఛదనం-పచ్చదనంగా మార్చాలని ఎంపీడీవో సుజాత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా అధికారులు, నాయకులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రాజేశ్వరి, మండల నోడల్ అధికారి జంగయ్య, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్, బీక్యానాయక్, నర్సింహ, బీచ్యానాయక్, జహంగీర్ బాబా, లక్ష్మయ్య, జహంగీర్‌అలీ, యాదయ్య, అశోక్, లక్పతి నాయక్, రాజేశ్, హీరాసింగ్, భానుకిరణ్, రవి, రాజేందర్ గౌడ్, ప్రవీణ్‌గౌడ్, ఇమ్రాన్‌బాబా, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

మొక్కలు నాటడం సామాజిక బాధ్యత

మొయినాబాద్ : స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చివరి రోజు శుక్రవారం ఎత్తు బార్ పల్లి రెవెన్యూలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ చేవెళ్ల గురుకుల పాఠశాల/కళాశాల ఆవరణంలో ఇతుబార్ పల్లి మాజీ సర్పంచ్ వినీతతో కలిసి చేవెళ్ల గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ మాలతి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా స్వీకరించాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వినోలిమ, నాయకుడు రాజు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

చేవెళ్ల రూరల్ : ఊరెళ్ల గ్రామంలో మొక్క నాటి నీరు పోస్తున్న మాజీ వైస్ ఎంపీపీ శివప్రసాద్

ఇబ్రహీంపట్నం : మొక్కలు నాటి వాటిని సంరక్షించటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి అన్నారు. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరై అధికారులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్ మంగ జగదీశ్వర్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్, అటవీశాఖ రేంజ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కస్నానాయక్, సెక్షన్ ఆఫీసర్లు నర్సింహ, చంద్రశేఖర్, బీట్ ఆఫీసర్లు మహేందర్, జంగారావు, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, కన్సిలర్ మోహన్‌నాయక్ పాల్గొన్నారు.

షాద్‌నగర్‌రూరల్ : మానవ మనుగడకు పచ్చని చెట్లు ఎంతో కీలకమని డివిజన్ స్పెషల్ ఆఫీసర్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని రాయికల్ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన స్వచ్ఛదనం, పచ్చదనం ముగింపు కార్యక్రమానికి ఎంపీడీవో బన్సీలాల్‌తో కలిసి మొక్కలను నాటారు. అదేవిధంగా సిజనల్ వ్యాధులపై అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. పరిసర ప్రాంతాలతో పాటు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో జయంత్, హెల్త్ హెడ్యుకేటర్ శ్రీనివాసులు, వైద్యులు బిందు, గ్రామ ప్రత్యేక అధికారి సుజాత, సెక్రటరీ శ్వేత, ఏఎన్ఎం సునీత, అంగన్‌వాడీ టీచర్లు సుజాత, మమత పాల్గొన్నారు.

చేవెళ్లరూరల్ : చేవెళ్ల, శంకర్‌పల్లి మండల పరిధిలోని గ్రామాల్లో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిధి పామెన గ్రామంలో మండల వ్యవసాయ అధికారి తులసి, ఊరెళ్ల గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ శివప్రసాద్, తంగడిపల్లి ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రమోద్, ఊరెళ్ల మాజీ సర్పంచ్ ఎండీ జహంగీర్, మాజీ ఉప సర్పంచ్, మాజీ వార్డు సభ్యులు, తంగడిపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్, తంగడిపల్లి ప్రత్యేక అధికారి ప్రత్యూష, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆదిబట్ల మున్సిపాలిటీలో..

ఆదిబట్ల : ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని మంగల్‌పల్లి గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ఆదిబట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి మొక్కలను నాటారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ యాదగిరి, మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, గ్రామస్తులు సుధాకర్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కడ్తాల్: మండల కేంద్రంలో మొక్కలు నాటుతున్న అధికారులు, నాయకులు

పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

యాచారం, ఆగస్టు 9: ఉపాధి కూలీలకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అంజయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట కూలీలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 10వారాల బిల్లులు వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కె జంగయ్య, మండల నాయకులు రాములు, ఇందిరమ్మ, జంగయ్య, మహేందర్, యాదయ్య, డేరంగుల కృష్ణ, సాయిలు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి టీపీవోగా కృష్ణకుమారి

తుర్కయాంజాల్, ఆగస్టు 9: తుర్కయాంజాల్ మున్సిపాలిటీ ఇన్‌చార్జి టీపీవోగా కృష్ణకుమారి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. వారంలో మూడు రోజులు మున్సిపాలిటీలో ఆమె అందుబాటులో ఉంటారు. తుర్కయాంజాల్ మున్సిపాలిటీతో పాటుగా దేవరకొండ టీపీవో గా ఆమె బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గతంలో మున్సిపాలిటీ ఇన్‌చార్జి టీపీవోగా పని చేసిన ఏసీపీ శ్రీనివాస్ బదిలీపై వెళ్లారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

షాబాద్, ఆగస్టు 9: వనమహోత్సవం కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని షాబాద్ ఎంపీడీవో అపర్ణ అన్నారు. శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని సర్దార్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రై డే-ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రజలందరూ మొక్కలు నాటాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంఈవో శంకర్ రాథోడ్, ఉన్నత పాఠశాల హెచ్ఎం లక్ష్మణ్‌నాయక్, ఎంపీవో శ్రీనివాస్, ఏపీవో వీరాసింగ్, ఏపీఎం నర్సింహులు, పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ

మొయినాబాద్, ఆగస్టు 9 : పచ్చదనంతో పర్యావరణాన్ని పరిరక్షించడానికి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత ముందుకు రావాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చివరి రోజు శుక్రవారం చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో మొక్కలు నాటారు. ప్రతి గ్రామ పంచాయతీ నుంచి మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో 20 మొక్కల చొప్పున నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చదనంతో ప్రతి ప్రాణికి ప్రాణవాయువు అందించడంతోపాటు మానవ మనగుడ కోసం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా హిమాయత్‌నగర్ రెవెన్యూలోని పల్లవి ఇంటర్నేషనల్ పాఠశాలలో పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే తహసీల్దార్ గౌతంకుమార్‌తో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కిషన్ రావు, ఎంపీడీవో సంధ్య, ఎంపీవో వెంకటేశ్వరరెడ్డి, ఏవో రాగమ్మ, ఎంఈవో వెంకటయ్య, పశు వైద్యాధికారి దేవిరెడ్డి, సూపరింటెండెంట్ రెహమాన్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

షాబాద్ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీమ్ భరత్ అన్నారు. శుక్రవారం స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా షాబాద్ మండలంలోని పోతుగల్ గ్రామంలో వన మహోత్సవం మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో అపర్ణ, ఎంపీవో శ్రీనివాస్, ఏపీవో వీరాసింగ్, పంచాయతీ కార్యదర్శి అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యనారాయణరెడ్డి, రవీందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, రవీందర్, మాధవరెడ్డి, రాంరెడ్డి, నర్సింహులు, భార్గవ్‌రామ్, అస్మత్ పాషా, అశ్వక్‌అలీ, రాహుల్, చెన్నయ్య, బుచ్చయ్య, మల్లేశ్, యాదయ్య, పెంటారెడ్డి, వెంకట్‌రెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

మొయినాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో మొక్కలు నాటుతున్న చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య

పేదల అభ్యున్నతే లక్ష్యం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, ఆగస్టు 9: పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ప్రజాపాలన కొనసాగుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం చౌదరిగూడ, కొందుర్గు మండల కేంద్రాల్లో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యలపై స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. త్వరలో ఇండ్లను మంజూరు చేస్తామని, ఉమ్మడి కొందుర్గు మండలంలో పలు గ్రామాల ప్రజల అవసరాల కోసం ఆర్టీసీ బస్సులను ప్రారంభిస్తామని చెప్పారు. చౌదరిగూడ మండలం 21 మంది లబ్ధిదారులు, కొందుర్గు మండలంలో 33 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు పురుషోత్తంరెడ్డి, కృష్ణారెడ్డి, సయ్యద్‌సాధిక్, అశోక్ రెడ్డి, మల్లేశ్‌గౌడ్, నరేందర్, గోవర్ధన్, ఆంజనేయులు, చంద్రశేఖర్, సత్యనారాయణరెడ్డి, సలీంలు పాల్గొన్నారు.

చౌదరిగూడలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

మొక్కలను నాటిన ఎమ్మెల్యే

వనమహోత్సవంలో భాగంగా చౌదరిగూడ మండలం వనంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శుక్రవారం మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. అనువైన ప్రతిచోటా మొక్కలను పెంచాలని, గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు, యువకులు విస్తారంగా మొక్కలను నాటి సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో రాజు, ఆంజనేయులు, ప్రవీణ్, నరేశ్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి

శంకరపల్లి మండలంలోని ఆలయంలో పూజలు చేస్తున్న మహిళలు

మంచాల మండలంలో పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

జిల్లాలోని ఆయా మండలాల పరిధి వివిధ గ్రామాలలోని దేవాలయాల్లో శుక్రవారం నాగుల పంచమిని భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మహిళలు నాగదేవతలకు పూజలు చేసి నైవేద్యాన్ని సమర్పించారు. అనంతరం నాగదేవత పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు.

- న్యూస్ నెట్‌వర్క్, నమస్తేతెలంగాణ

మొయినాబాద్‌లో..

షాద్‌నగర్‌టౌన్: పోచమ్మ దేవాలయం వద్ద..

నార్సింగ్‌లో..

షాద్‌నగర్‌టౌన్: క్యూలో నిల్చున్న భక్తులు

డ్రగ్స్ విక్రయిస్తే కఠిన చర్యలు

డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

యాచారం, ఆగస్టు 9 : మాదకద్రవ్యాలకు అలవాటు పడి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్సై సత్యనారాయణ అన్నారు. మండలంలోని మాల్ ప్రభుత్వ పాఠశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ మత్తులో వ్యసనాలకు, జల్సాలకు అలవాటు పడి డ్రగ్స్ విక్రయాలకు పాల్పడుతున్నారని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై గోపాల్, మహిళా కానిస్టేబుల్ సంతోష, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితులు అరెస్టు

పెద్ద అంబర్ పేట, ఆగస్టు 9: పందులను ఎత్తుకెళ్లిన దొంగలను పోలీసులు పట్టుకున్నారు. అబ్దుల్లాపూర్మెట్ పోలీసుల కథనం ప్రకారం.. మండల పరిధిలోని బాటసింగారం గ్రామానికి చెందిన విక్రమ్ ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్ పక్కన పందులు పెంచుతున్నాడు. ఈనెల 3న పందులను దొడ్డిలో ఉంచి ఇంటికి వచ్చాడు, తిరిగి ఉదయం వెళ్లి చూడగా పది పందులు కనిపించలేదు. వెంటనే అబ్దుల్లాపూర్మెట్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తులో కొత్తపేట నాగేశ్వర కాలనీకి చెందిన తేరాసింగ్, తన స్నేహితులు ఈశ్వర్ గణేశ్‌లతో కలిసి పందులు ఎత్తుకెళ్లినట్టు గుర్తించారు. వీరు గతంలో ఘట్కేసర్, శంషాబాద్ ప్రాంతాల్లోనూ పందులు దొంగతనం చేసినట్లు విచారణలో అంగీకరించారని పోలీసులు తెలిపారు. నిందితులను అరెస్టు చేసినట్లు సీఐ అంజిరెడ్డి తెలిపారు.

రోడ్డు పనులను త్వరలో పూర్తి చేస్తాం

తుర్కయాంజాల్, ఆగస్టు 9 : మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో కౌన్సిలర్లు మంగమ్మ, కీర్తన, భాగ్యమ్మ, అనురాధలతో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీ వాసులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అవసరమైన చోట రోడ్డు పనులను త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం కాలనీలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో తుర్కయాంజాల్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ ఐలయ్య, కమిషనర్ అమరేందర్‌రెడ్డి, నాయకులు విజయానంద్‌రెడ్డి, ధనరాజ్, నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతులకు పంట రుణాలు అందజేత

మంచాల ఆగస్టు 9: పంట రుణాలు మాఫీ అయిన రైతులకు తిరిగి మళ్లీ కొత్త రుణాలను అందజేస్తున్నట్టు మంచాల సహకార సంఘం చైర్మన్ వేదిరే హనుమంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మంచాల సహకార సంఘం కార్యాలయంలో రైతులకు పంట రుణాల చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన రైతులందరికీ పంట రుణాలు మాఫీ చేయడమే కాకుండా తిరిగి కొత్త రుణాలను అందజేసి రైతుల అండగా నిలుస్తుందని చెప్పారు. కార్యక్రమంలో సహకార సంఘం బ్యాంకు సీఈవో చింతకింది శ్రీనివాస్, రమేశ్ పాల్గొన్నారు



సీసీరోడ్డు పనులు ప్రారంభం



షాద్‌నగర్‌టౌన్, ఆగస్టు 9: షాద్‌నగర్ మున్సిపాలిటీలోని 16వ వార్డు క్రిస్టియన్‌కాలనీలో శుక్రవారం సీసీరోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా వార్డుల్లో సీసీరోడ్డు, అంతర్గత మురుగుకాలువలు, వీధి దీపాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వార్డుల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా కౌన్సిలర్లు, అధికారులు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యుడు కిషోర్, పద్మ, నాయకుడు వెంకట్రావు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

మొయినాబాద్, ఆగస్టు 9: బంగారం వ్యాపారులు సీసీ కెమెరాలు బిగించుకోవాలని సీఐ పవన్ కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఉన్న ప్రతి బంగారు దుకాణాన్ని సీఐ ఆకస్మికంగా సందర్శించి వారికి జాగ్రత్తలపైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ దొంగలు బంగారు దుకాణాలను టార్గెట్ చేసి దోపిడికి పాల్పడుతున్నారని వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తమ దుకాణాల వద్ద సీసీ కెమెరాలను బిగించుకోవాల్నారు. ఆయన తోపాటు ఏఎస్ఐ శివారెడ్డి ఉన్నారు.



ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

చేవెళ్ల రూరల్, ఆగస్టు 9 : వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చేవెళ్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటేశం అన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి ఫతేపూర్ బ్రిడ్జి వద్ద మైనర్లు, డ్రైవర్లు, వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటేశం మాట్లాడుతూ.. మైనర్లు వాహనాలు నడపరాదని, వారికి వాహనాలు ఇస్తే చట్టరీత్యా చర్యలకు బాధ్యులవుతారని హెచ్చరించారు. తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆదిబట్ల, ఆగస్టు 9: నేడు ఆదిబట్ల సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాల్లో అంతరాయం ఏర్పడుతుందని ఆదిబట్ల విద్యుత్ ఏఈ జయన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆదిబట్ల సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ పోలీస్‌స్టేషన్ ఫీడర్, సాయితేజ అపార్ట్‌మెంట్, వసంతకార్పొరేషన్, ఏరోసిటీ, టీసీఎస్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరాను నిలిపి వేస్తున్నట్లు తెలిపారు.

తుర్కయాంజాల్ సబ్ స్టేషన్ పరిధిలో..

తుర్కయాంజాల్, ఆగస్టు 9 : సాధారణ మరమ్మతుల కారణంగా తుర్కయాంజాల్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు కాలనీలో శనివారం విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఏడీఈ వినోద్ ఒక ప్రకటనలో తెలిపారు. కమ్మగూడ ఫీడర్ పరిధి ఈస్ట్ సూరజ్ నగర్, ఏపీ ఏటీ కాలనీ, టీచర్స్ కాలనీ, వీరమణి ఇండస్ట్రీ, నవ భరత్ కాలనీలో ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా బ్రాహ్మణ పల్లి ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 నుంచి 12.30 గంటల వరకు తుర్కయాంజాల్ ఫీడర్ పై మధ్యాహ్నం 1 నుంచి 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.